ఆది వారం
10-12-2023
సంపుటి - 08,
సంచిక - 407
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు వార్త పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం

## ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం : సీఎం రేవంత్





**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమ సమాజం):** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు. శాసన సభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు.



# శస్త్ర చికిత్స తరువాత వాకర్ సహాయంతో నడిచిన మాజీ సీఎం కెసిఆర్

### సంపూర్ణంగా కోలుకోవడానికి 6-8 వారాల సమయం పడుతుందని వైద్యుల వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమ సమాజం):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గాయం నుంచి క్రమంగా కోలుకుంటున్నారు. శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్‌ను వైద్యులు తొలిసారి నడిపించారు. వైద్యుల సూచనల మేరకు వాకర్ సాయంతో బీఆర్ఎస్ అధినేత మెల్లగా అడుగులు వేశారు. ఇందుకు సంబంధించిన వీడియోని బీఆర్ఎస్ పార్టీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. ఇది చూసిన నెటిజన్లు, పలువురు రాజకీయ ప్రముఖులు కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజా సేవలోకి రావాలని కాంక్షిస్తున్నారు. శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడిందని యశోద వైద్యులు తెలిపారు. త్వరితగతిన కోలుకునేందుకు అనుకూలంగా కేసీఆర్ శరీరం సహకరిస్తోందని చెప్పారు. మానసికంగా కూడా కేసీఆర్ దృఢంగా ఉన్నారన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే

3వ పేజీలో...

# సోనియాగాంధీకి ప్రధాని మోడీ జన్మదినోత్సవ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (సమ సమాజం):** యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో సోనియాకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు నేతలు కాంగ్రెస్ నాయకురాలికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం సోనియాకు గ్రీటింగ్స్ తెలియజేశారు. 'సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆమెకు సంపూర్ణమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా' అంటూ మోదీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మోదీతో పాటుగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్

# ఎవరెన్ని విమర్శలు చేసినా బిజెపిదే భవిష్యత్

### పార్లమెంటులో క్లీన్ స్వీప్ చేస్తాం: ఈటెల



**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమ సమాజం):** ఎన్ని విమర్శలు వచ్చినా, తప్పుడు ప్రచారం చేసినా బీజేపీకి ప్రజలు ఎనిమిది సీట్లు కట్టబెట్టారని ఆ పార్టీ నేత ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకీ ఓట్లు సీట్లు పెంచేందుకు కృషి చేసిన బీజేపీ కార్యకర్తలకు

3వ పేజీలో...

# తడిసిన ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

### నష్టపోయిన రైతుల్లో తీవ్ర ఆందోళన

**గుంటూరు, డిసెంబర్ 9 (సమ సమాజం):** వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. తాజాగా తుపాన్ ప్రభావంతో వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

3వ పేజీలో...



# రైతుబంధుపై స్పష్టత ఇవ్వండి

### ఎప్పటిలోగా జమచేస్తారో చెప్పండి

### అప్పుడే విమర్శలు మొదలు పెట్టిన హరీష్ రావు

**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమ సమాజం):** అధికారం పక్షమైనా.. ప్రతిపక్షమైనా ఎప్పటికీ తాము ప్రజల పక్షాన నిలబడుతామని మాజీ



3వ పేజీలో...

# హామీలు నిలబెట్టుకోవడం మాకు ఎరుకే

### రెండు హామీలను ప్రారంభించింది హరీష్‌కు తెలీదా

### ఎమ్మెల్యే హరీష్ విమర్శలపై జూపల్లి ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమ సమాజం):** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు కామన్ సెన్స్ లేకుండా మాట్లాడుతున్నారని.. ప్రభుత్వం ఏర్పడి రెండే రోజులవుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. తాము ఇచ్చిన హామీలను



# గవర్నర్‌కు బిజెపి ఎంఎల్ఏలు ఫిర్యాదు



3

**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమ సమాజం):** గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్‌తో బీజేపీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ సెక్రెటరీని ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా ప్రొటెం స్పీకర్

# కాంగ్రెస్ ఎంపి బంధువుల ఇంట్లో ఐటి సోదాలు

### భారీగా నగదు పట్టివేత



3

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (సమ సమాజం):** జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూ బంధువులకు చెందిన డిస్టిలరీలపై మూడు రోజులుగా ఐటీ దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకూ రూ.200 కోట్లకు పైగా

# ఎంఎల్‌సి పదవులకు పల్లా, కౌశిక్‌రెడ్డి, కడియం రాజీనామా



3

**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమ సమాజం):** ఎమ్మెల్సీ పదవులకు పలువురు బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీలుగా నేడు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి అందజేశారు. వీరి రాజీనామాలను మండలి చైర్మన్

# బిఆర్‌ఎస్ శాసనసభాపక్ష నేతగా కెసిఆర్

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు



3

**హైదరాబాద్, డిసెంబర్ 9 (సమ సమాజం):** బీఆర్ఎస్ ఎల్పీ నేతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికయ్యారు. శనివారం బీఆర్ఎస్ పీపీ నేత కేశవరావు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్‌ను బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ పేరును మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రతిపాదించగా.. మాజీ మంత్రులు కడియం

# మంత్రులకు శాఖలు కేటాయింపు

## రవాణా వ్యవస్థను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తాం : పొన్నం ప్రభాకర్



డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క- ఆర్థిక, విద్యుత్ శాఖ,



ఉత్తమ్ కుమార్ రెడ్డి- నీటిపారుదల, పౌరసరఫరాలు,

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి- రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ,





తుమ్మల నాగేశ్వరరావు- వ్యవసాయం, చేనేత శాఖ,

శ్రీధర్‌బాబు- ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు,





కొండా సురేఖ- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ

పొన్నం ప్రభాకర్- రవాణా, బీసీ సంక్షేమం,





సీతక్క- మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్

జూపల్లి కృష్ణారావు- ఎక్సైజ్, పర్యాటక శాఖ,





పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి- రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ,

దామోదర రాజనర్సింహ- వైద్య, ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ,



3వ పేజీలో...

## శస్త్ర చికిత్స తరువాత వాకర్ సహాయంతో నడిచిన మాజీ సిఎం కెసిఆర్



(మొదటి పేజి తరువాయి) అవకాశం ఉందని తెలిపారు. కాగా, కేసీఆర్ ఎర్రవల్లిలోని తన నివాసంలో గురువారం రాత్రి కాలు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆయనను సోమాజిగూడలోని యశోద దవాఖానకు తరలించారు. వైద్యులు సీటీ స్కాన్ సహా అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్ ఎడమ కాలి తుంటి భాగంలో ఫ్రాక్చర్ అయినట్టు గుర్తించారు. ఈ మేరకు వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. సాయంత్రం కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం కేసీఆర్ సంపూర్ణంగా కోలుకోవడానికి 6-8 వారాల సమయం పడుతుందని వెల్లడించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నదని తెలిపారు.

# ఎవరెన్ని విమర్శలు చేసినా బిజెపిదే భవిష్యత్



ఎన్నికల్లో బీజేపీ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని నిరూపించారన్నారు. మోడీ గత తొమ్మిది సంవత్సరాల పాటు భద్రత, భరోసానే కాదు ప్రపంచవ్యాప్తంగా దేశ గొప్పతనాన్ని చాటిన వ్యక్తి అని కొనియాడారు. కరోనాను తట్టుకుని ఆర్థిక పురోగతి సాధిస్తున్న దేశం భారత్ దేశం అని చెప్పుకొచ్చారు. భారతదేశం చుట్టూ ఉన్న దేశాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని.. వాటిని ఆదుకున్న వ్యక్తి ప్రధాని మోడీ అని అన్నారు. మోడీ వచ్చిన తర్వాత కాశ్మీర్ వంటి ప్రాంతాల్లో కాల్పులు తగ్గిపోయాయన్నారు. భారతదేశం బార్డర్‌లో ఇంచు స్థలం కూడా కబ్జా కాకుండా జెండాలు పాతిన వ్యక్తి మోడీ అని కొనియాడారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లలో బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని ఆస్వాదిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మిగతా రాష్ట్రాల్లో ఈవీఎంలు ట్యాంపర్ అవుతున్నాయని ఆరోపిస్తున్నారన్నారు. రేపు పార్లమెంట్‌లో 400 స్థానాలు గెలవడమే లక్ష్యంగా మోడీ పని చేస్తున్నారని తెలిపారు. అయోధ్యలో అందరినీ ఒప్పించి రామాలయం కట్టిస్తున్న వ్యక్తి మోడీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేస్తున్నవే అని చెప్పుకొచ్చారు. పేదలకు సొంతింటి కళ నెరవేర్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఈటల రాజేందర్ వెల్లడించారు.

(మొదటి పేజి తరువాయి) శ్రీహరి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమోదించారు. శాసనసభాపక్షం మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. కాగా... ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ , పద్మారావు హాజరుకాలేదు. తుంటి ఎముక విరిగి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ వెంట కేటీఆర్ ఉండగా.. పద్మారావు దైవ దర్శనం నిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లడంతో సమావేశానికి గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరారు. ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు తమపై నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచుకున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో నాలుగు స్థానాలు గెలిపించారని.. తెలంగాణలో పార్లమెంట్

# తడిసిన ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి



(మొదటి పేజి తరువాయి) పంటచేతికి వచ్చే దశలో వరదల్లో పంట యావత్తూ మునిగిపోయింది. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాల్సి ఉంది. నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. ఆర్బీకేలలో షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో , అకాల వరదలు, వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆర్బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సకాలంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు రైతుల నుంచి బస్తా రూ.1100కు కొనుగోలు చేస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోయారు. తడిసిన ధాన్యం విషయంలో సడలింపులు ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

# రైతుబంధుపై స్పష్టత ఇవ్వండి



(మొదటి పేజి తరువాయి) మంత్రి హరీశ్‌రావు తేల్చిచెప్పారు. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీన రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పారని..రైతుబంధు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూనే రైతుబంధుపై ప్రశ్నలు వేశారు.. రైతాంగం అంతా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచిచూస్తోందని తెలిపారు. వడ్లు అమ్ముకొకండి.. తాము బోనస్‌తో వడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అధికారంలోకి వచ్చారు.. రూ. 500 బోనస్‌తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మిగ్‌జాం తుపాను కారణంగా కొన్ని చోట్ల వడ్లు తడిశాయని, అలాంటి రైతులను ఆదుకోవాలని హరీశ్‌రావు కోరారు. ప్రభుత్వం నుంచి కొంత స్పష్టత కావాలని.. విమర్శలు చేయడానికి తాము రాలేదన్నారు. వ్యవసాయ పెట్టుబడిపైన ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. ఓ వైపు వర్షాలు పడుతున్నాయని.. బోనస్ యెప్పుడు ఇస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుబంధు రూ.15 వేలు ఇస్తామని చెప్పారని.. డిసెంబర్ 9న ఇస్తామని చెప్పింది కానీ ఇవ్వటం లేదని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు నవంబర్ చివరి వారం డిసెంబర్ మొదటి వారంలో వేశామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే రైతుభరోసా ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టత ఇవ్వాలన్నారు. యాసంగి పంట వేసే సమయం వచ్చిందని.. దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. డిసెంబర్ 9 వచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని హరీష్‌రావు నిలదీశారు.

# హామీలు నిలబెట్టుకోవడం మాకు ఎరుకే



(మొదటి పేజి తరువాయి) ప్రారంభించామని కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుందన్నారు. హరీశ్‌రావు వ్యాఖ్యలకు మంత్రి జూపల్లి కౌంటర్ ఇచ్చారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి జూపల్లి మాట్లాడుతూ... హరీష్‌రావు మైండ్ లేకుండా మాట్లాడుతున్నాడు. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు.రెండురోజుల ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఏమనాలి. వీరికి అప్పుడే తొందర ఎక్కువైందన్నారు. రెండు రోజుల్లో మూడు పథకాలు ఇంప్లిమెంట్ చేశాం. మొన్నటి వరకు ప్రగతి భవన్‌కి పోవాలంటే అవకాశమే లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. రెండు రోజులకే గత ప్రభుత్వానికి, మా ప్రభుత్వానికి తేడా కనిపించింది. తెలంగాణ ఉద్యమంలో నేనూ పాల్గొన్నాను. తెలంగాణ వచ్చిన రోజు కంటే ఈరోజు తెలంగాణ ప్రజలు సంతోషంగా ఫీలవుతున్నారు. అమరవీరుల ఆత్మ ఈరోజు శాంతించింది. ప్రజలు ఏ లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారో అవి నెరవేరుస్తాం అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. అలాగే అవినీతికి సంబంధించి బిఆర్ఎస్ జవాబు చెప్పుకోవాల్సి ఉంటుందన్నారు.

# బిఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కెసిఆర్



(మొదటి పేజి తరువాయి) శ్రీహరి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమోదించారు. శాసనసభాపక్షం మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. కాగా... ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ , పద్మారావు హాజరుకాలేదు. తుంటి ఎముక విరిగి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ వెంట కేటీఆర్ ఉండగా.. పద్మారావు దైవ దర్శనం నిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లడంతో సమావేశానికి గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరారు.

# గవర్నర్‌కు బిజెపి ఎంఎల్ఎలు ఫిర్యాదు



(మొదటి పేజి తరువాయి) నియమాకంపై గవర్నర్ సెక్రెటరీకి కమలం పార్టీ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సీనియర్‌ను కాకుండా ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్‌ను నియమించటాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రోటైం స్పీకర్ ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ఉండటంతో ప్రమాణ స్వీకారానికి బీజేపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ఎంఐఎం రజాకార్ల పార్టీ అని తెలంగాణలో రజాకారులు చేసిన ఆకృత్యాలను భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు గుర్తుచేస్తున్నారు.

# కాంగ్రెస్ ఎంపి బంధువుల ఇంట్లో ఐటి సోదాలు




పట్టుబడిన బ్యాగుల్లో మొత్తం రూ.20 కోట్లకుపైగానే నగదు ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఒడిశాలో దాడులు జరుగుతున్నాయి. స్వాధీనం చేసుకున్న మొత్తాన్ని లెక్కపెట్టేందుకు అధికారులు మూడు దజన్ల కౌంటింగ్ మెషీన్లను వాడుతున్నారు. ఇప్పటి వరకూ దాదాపుగా రూ.300 కోట్ల మేర సొమ్మును పట్టుబడినట్లు సమాచారం. కౌంటింగ్ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. పన్ను ఎగవేత ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు మొదట డిసెంబర్ 6న డిస్టిలరీలపై దాడులు చేపట్టారు. ఆ తర్వాత బల్దియో సాహు గ్రూప్ ఆఫ్ కంపెనీల్లోనూ తనిఖీలు చేపట్టారు. అక్కడ 156 బ్యాగుల్లో నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని టిట్లాగఢ్, సంబల్పూర్, సుందర్‌గఢ్, భువనేశ్వర్, జార్ఖండ్‌లోని కొన్ని ప్రదేశాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. రూర్కెలా, రాయగడలో కొందరు మద్యం వ్యాపారులకు సంబంధించిన ఆస్తులపై కూడా సోదాలు జరిగాయి.

(మొదటి పేజి తరువాయి) లెక్కల్లో చూపని నగదు పట్టుబడింది. బుధవారం నుంచి ఒడిశా, జార్ఖండ్‌లలో ఐటీ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. శనివారం కూడా ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో రాంచీలోని ధీరజ్ సాహూకు చెందిన ఆఫీసులో మరో మూడు బ్యాగులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఒడిశాలో జరుగుతున్న దాడుల్లో మద్యం ఫ్యాక్టరీల నిర్వహణకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న బంటీ సాహూ అనే వ్యక్తి ఇంట్లో దాదాపు 19 బ్యాగుల్లో సొమ్మును ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ

## ఎంఎల్‌సి పదవులకు పల్లా, కౌశిక్‌రెడ్డి, కడియం రాజీనామా




(మొదటి పేజి తరువాయి) ఆమోదించారు. ఇటీవలే జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వీరు ముగ్గురూ ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా వీరు ఎన్నికయ్యారు. నిబంధనల ప్రకారం 15 రోజుల్లోపు ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఖాళీ అయిన ఈ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహిస్తుంది.

